క్లుప్తంగా

కమిటీ ఎన్నిక



ఏటూరునాగారం: మండల కేంద్రంలో పనిచేస్తున్న సఫాయి సిబ్బంది, మల్టిపర్పస్ వర్కర్లు గురువారం పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ కమిటీ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా ఎండి.మినాజ్, ఉపాధ్యక్షుడిగా మామిడి రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా పండగ అనిల్, కార్యదర్శిగా పూనెం చుక్కయ్య, సహాయ కార్యదర్శులుగా కోడిపుంజుల సమ్మక్క, మామిడి భూలక్ష్మి, కోశాధికారిగా సతీష్, ప్రచార కార్యదర్శిగా చిమ్మని కిరణ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం



మంగపేట: మండలంలోని కొత్తమల్లూరు(బెస్త గూడెం)లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి రామకృష్ణ సేవాట్రస్టు చైర్మన్ బాడిష నాగ రమేష్ ఆర్థిక సాయం అందజేశారు. ఈ మేరకు రూ.2500 నగదుతో పాటు 25 కేజీల బియ్యాన్ని స్థానిక యూత్ సభ్యులకు అందజేయగా గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారు అందజేశారు. రామకృష్ణ సేవాట్రస్టు సభ్యులు, గ్రామ యూత్ సభ్యులు సాంభులు, రమేష్, పూర్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అప్పగింత



వెంకటాపురం(ఎం): మండల పరిధిలో పాగో ట్టుకున్న సెల్‌ఫోన్లను బాధితులకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి అప్పగించినట్లు ఎస్సై జక్కుల సతీష్ తెలిపారు. హనుమకొండకు చెందిన చంద్రశేఖర్ మండలంలోని పాలంపేట గ్రామంలో, చిన్న కోర్నేల్ గ్రామానికి చెందిన చింతల అనిల్ అనే కానిస్టేబుల్ ఇటీవల సెల్‌ఫోన్ పాగొట్టుకొని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను గుర్తించి రికవరీ చేసి గురువారం అందజేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

మొక్కలు నాటిన జీపీ సిబ్బంది



వెంకటాపురం(ఎం): వన మహోత్సవంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ పనులను గ్రామ పంచాయతీ అధికారులు, ఈజీఎస్ అధికారులు గురువారం ప్రారంభించారు. వెంకటాపురం నుంచి పాలంపేటకు వెళ్లే రహదారిలో లక్ష్మీపురం శివారులో గ్రామ పంచాయతీ సిబ్బందితో మొక్కలు నాటించారు. మొక్కలు నాటే ప్రదేశంలో వన మహోత్సవంలో భాగంగా 'నాటుదాం ఒక చెట్టు -అమ్మ పేరు మీద' అనే ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది మొక్కలు నాటే ప్రదేశానికి ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వ్యాస్ చందర్, ఈజీఎస్ ఏపీఓ సునీత, పంచాయతీ కార్యదర్శి దామోదర్, ఈజీఎస్ ఈసీ, టీఏలు, ఎఫ్ఓ హాజరై మొక్కలు నాటినట్లు ఫొటోలు సైతం తీసుకున్నారు. కాగా, గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేసే సిబ్బందితో గుంతలు తీసి మొక్కలు నాటించిన అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై ఈజీఎస్ ఏపీఓ సునీతను వివరణ కోరగా.. వెంకటాపురం నుంచి పాలంపేట గ్రామాల మధ్య చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు పెట్టిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ కార్యక్రమని అమ్మ పేరుపై ఎవరైనా మొక్కలు నాటుకోవచ్చని మరోలా బదులిచ్చారు. గవర్నర్ రామప్ప పర్యటన ఉండడంతో మొక్కలు పెడుతున్నట్లు వెల్లడించారు.

'పెసా గ్రామ సభలో బెదిరింపులు'

ఏటూరునాగారం: మండల కేంద్రంలో ఈనెల 17న ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీలో నిర్వహించిన పెసా గ్రామ సభను ఐటీడీఏ కాంటింజెంట్ వర్కర్లు అడ్డుకుని తమను బెదిరించారని పెసా కమిటీ కార్యదర్శి గండెపల్లి సత్యం, కమిటీ సభ్యురాలు పలక గంగా, పులిశె రాధిక గురువారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఐటీడీఏ కాంటింజెంట్ వర్కర్ బడే సులోచన, బడే సతీష్, చేల శమంతక మణి, గొంది గౌరమ్మ పెసా గ్రామ సభను అడ్డుకొని తమ వెనుక ఐటీడీఏ ఉన్నతాధికారులు ఉన్నారని, మీరు ఏమి చేయలేవని అంటూ దుర్భాషలాడారన్నారు. అంతేకాకుండా పెసా గ్రామ సభకు వచ్చిన అధికారులను సైతం సులోచన తన అనుచరులు బెదిరింపులకు పాల్పడినట్లు తెలిపారు.

వెంకటాపురం(ఎం): తాళ్లపాడులో ధర్నా నిర్వహిస్తున్న నాయకులు



గోవిందరావుపేటలో..



వాజేడు : వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



రుణమాఫీలో ఆంక్షలు సరికాదు

● బీఆర్ఎస్ నాయకుల నిరసన



మంగపేట: గంపోనిగూడెం వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

ఎస్ఎస్‌తాడ్వాయి: రుణమాఫీ పేరుతో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. రుణమాఫీలో ఆంక్షలు సరికాదని రైతులందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో జాతీయ రహదారిపై బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, ఆత్మ మాజీ చైర్మన్ దుర్గం రమణయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు గురువారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మోసపూరితమైన ఆరు గ్యారంటీల వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులని మోసం చేసిందన్నారు. మండల మాజీ అధ్యక్షుడు దిడ్డి మోహన్‌రావు, నూశెట్టి రమేష్, బాపిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు గడ్డం అరుణ, చిడం బాబురావు, నాగేశ్వర్‌రావు, మాజీ కోఆప్షన్ సభ్యుడు దిల్వర్ ఖాన్, నాయకులు నగేష్, బందెల తిరుపతి, కొర్నెబెల్లి శేషగిరి, విక్రమ్ పాల్గొన్నారు.

వెంకటాపురం(ఎం): ప్రభుత్వం ఆంక్షలు లేకుండా రైతులకు రూ.రెండు లక్షలు రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలోని తాళ్లపాడులో ధర్నా నిర్వహించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సదానందానికి వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, నాయకులు మల్క రమేష్, పోశాల వీరమల్లు, మేడబోయిన అశోక్, చంటి భద్రయ్య, ఆకాడపు దేవేందర్, భాషవేన జ్ఞానేందర్, నర్రా భద్రయ్య, దగ్గు ప్రభాకర్‌రావు, జనగాం రవిందర్, జగన్ మోహన్‌రావు, కుమారస్వామి పాల్గొన్నారు.

గోవిందరావుపేట: రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే రుణమాఫీ చేయాలని మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో ధర్నా చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నరసింహ నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 40 శాతం మాత్రమే రుణమాఫీ జరిగిందని అన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మధుసుదన్ రెడ్డి, హన్మంతరావు, శ్రీనివాసరావు, రవీందర్ రావు, దేవా, రామ్ చందర్, స్వరూప, బూరెడ్డి మధు, రమేష్, హేమాద్రి, కృష్ణ, రాణి, ఫక్రుద్దీన్, బొల్లం ప్రసాద్, ఎలందర్, వెంకన్న, కనకయ్య, కృష్ణా రెడ్డి, పూర్ణ చందర్, గట్టయ్య, నరేందర్, వాగా, అక్కినపెల్లి రమేష్, చందులాల్, కొమురయ్య, మల్లేష్ నాయక్, హరి సింగ్ పాల్గొన్నారు.

వాజేడు: ప్రభుత్వం రైతులకు అరకొర రుణమాఫీని చేసిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెనుమల్ల రామ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డీటీ రాహుల్ చంద్ర వర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రమణారావు, కృష్ణయ్య, నిజ్జు, స్వరూప, పార్వతి, సర్వేశ్వరరావు, సాంబశివ రాజు, సాంబమూర్తి, తిరుపతి, అశోక్, లోహమూర్తి తదితరులు

కన్నాయిగూడెం: ఎలాంటి షరతులు లేకుండా రూ.రెండు లక్షల రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య అన్నారు. మండల కేంద్రంలో నాయకులు గురువారం ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. అనందరం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సర్వర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం రోడ్డు బైటాయించి రూ.రెండు లక్షల రుణమాఫీ చేయాలని నినాదాలు చేశారు. నాయకులు చిన్నకృష్ణ, పూజారి కిషోర్, కావిరి సంతోష్, మటం వెంకటేశ్వర్లు, వెంకటయ్య, లక్ష్మయ్య, సుధాకర్, రమేష్, కిరణ్, ప్రభాకర్, వెంకటేష్ పాల్గొన్నారు.

మంగపేట: ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయాలని మండల కేంద్రంలోని గంపోనిగూడెం వద్ద బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏటూరునాగారం-బూర్గంపాడు ప్రధానరోడ్డుపై గురువారం రాస్తారోకో నిర్వహించారు. అనంతరం రైతువేదిక వరకు ర్యాలీగా వెళ్లి వ్యవసాయశాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకుడు తాటి కృష్ణ మాట్లాడుతూ.. రూ.2 లక్షల రుణమాఫీ పథకాన్ని వాయిదాల పర్వంలో అమలు చేసి అర్హులైన రైతులకు న్యాయం చేయలేక ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో మంగపేట ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ తోట రమేష్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, సోషల్‌మీడియా ఇన్‌చార్జ్ గుడివాడ శ్రీహరి, కోరం సంతోష్, రామ్మూర్తి, కాడబోయిన నరెందర్, లింగయ్య, రమణ, శ్రీనివాస్, రాజేందర్, సుకుమార్, లక్ష్మణ్‌రావు, రామకృష్ణ పాల్గొన్నారు.

వెంకటపురం(కె): రైతులకు షరుతులు లేకుండా రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గంప రాంబాబు మాట్లాడుతూ.. అందరికి రుణమాఫీ అని చెప్పి ఇప్పుడు సగం మందికి మాత్రమే చేస్తుందన్నారు. రేషన్ కార్డు లేనివారికి ఎలాంటి రుణమాఫీ జరగలేదన్నారు. రూ.రెండు లక్షలకు పైబడి ఉన్నవారికి కూడా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు గోదవర్తి నర్సింహమూర్తి, రవి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

రుణాలను మాఫీ చేయాలి



ధర్నాలో రైతు సంఘాల నాయకులు

ములుగు రూరల్: పట్టాదారు పాస్ పుస్తకాలు లేక పహాణీపై పంట రుణాలు పొందిన రైతుల రుణమాఫీని ప్రభుత్వం చేపట్టాలని రైతు సంఘం నాయకుడు అప్పాజీ అయిలయ్య అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని సర్వాపూర్‌లోని అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా చేపట్టారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పంట రుణాలు పొందిన రైతులకు రూ.2 లక్షలు మాఫీ చేయాలని అన్నారు. రుణమాఫీకి నిబంధనల పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని అన్నారు. ప్రభుత్వం స్పందించి రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండబోయిన రవిగౌడ్, శ్రీహరి, బాగే రాజు, లక్ష్మీనారాయణ, సంపత్‌రావు, సుదర్శన్‌రావు, తిరుపతయ్య, నర్సింహులు, రవికుమార్, ఐలయ్య, సమ్మయ్య, కళ్యాణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎస్ తాడ్వాయి: రాస్తారోకో చేస్తున్న నాయకులు



కన్నాయిగూడెంలో..



వెంకటాపురం(కె)లో..

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి



మాట్లాడుతున్న డీటీడీఓ దేశిరామ్ నాయక్

ములుగు: విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని డీటీడీఓ దేశిరాంనాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వసతి గృహంలో ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ఆశ్రమ పాఠశాలల హెచ్‌ఎంలు, వార్డెన్‌లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హాస్టల్ పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఎక్కడ చెత్తాచెదారం లేకుండా చూడాలన్నారు. విద్యుత్ సానిటేషన్, విద్య కమిటీల విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు



అక్రమ కట్టడాన్ని తొలగిస్తున్న తహసీల్దార్

వెంకటపురం(కె): ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ లక్ష్మీరాజయ్య అన్నారు. గురువారం మండల పరిధిలో ప్రభుత్వ భూమిలో అనుమతులు లేకుండా కట్టిన ఇళ్లను పోలీస్ ప్రొటెక్షన్ మధ్య తహసీల్దార్ తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వే నంబర్ 16, 17లో గల ఇళ్లను సర్వే చేయించి అందులో ఉన్న కట్టడాలను ప్రొక్లెయినర్ సాయంతో తొలగించి భూమిని స్వాధీన పర్చుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా భూమిని ఆక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. డిప్యూటీ తహసీల్దార్ మహేందర్, ఆర్ఐ మల్లయ్య, సర్వేయర్ వీరస్వామి, హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలి

కన్నాయిగూడెం: ఏజెన్సీ గ్రామాలైన కంతనపల్లి, ఐలాపూర్ గ్రామాలకు కనీస రోడ్డు సౌకర్యం కల్పించని కాంగ్రెస్ ప్రభుత్వానికి పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాడి రామరాజు నేత గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని ఐలాపూర్, కతంనపల్లి గ్రామల ప్రజలకు రోడ్లు లేక అవస్థలు పడుతున్న గతం నుంచి పాలించిన ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. వారికి ఈ గ్రామాల ప్రజలు వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

దివ్యాంగులందరికీ సహాయ ఉపకరణాలు



మాట్లాడుతున్న ఎంపీడీఓ జవహర్ రెడ్డి

గోవిందరావుపేట: అర్హులైన దివ్యాంగులందరికీ ఆలింకో ఆధ్వర్యంలో సహాయ ఉపకరణాలు అందిజేస్తుమని తహసీల్దార్ సృజన్ కుమార్, ఎంపీడీఓ జవహర్ రెడ్డి, ఆలింకో సంస్థ అధికారి ఆశిశ్, సీడీపీఓ మల్లీశ్వరి, డీడబ్ల్యూఓ స్వర్ణలత లేనినా అన్నారు. మహిళ శిశు దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆలింకో వారి సహాయంతో దివ్యాంగులకు సహాయ ఉపకరణములకు గుర్తింపు శిబిరాన్ని మండల పరిధిలోని పస్రా గ్రామ పంచాయతీలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ.. ఆలింకో ఆధ్వర్యంలో దివ్యాంగులకు సహాయక ఉపకరణాలు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ ఉపకరణాలు అందరూ ఉపయోగించుకోవాలని దివ్యాంగులకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలతో మీ సేవలో దరఖాస్తు చేసుకోని ఉపకరణాలు తీసుకోవాలని అన్నారు. దివ్యాంగులు 40 శాతం వైకాల్యం పైబడి నటువంటి వారిని గుర్తించి వారి వారి అవసరాలను బట్టి సహాయ ఉపకరణాలను నిర్ణయించి అంజేయనున్నట్లు తెలిపారు. ఆలింకో సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు బ్యాటరీతో నడిచే వీల్ చైర్స్, తోపుడు వీల్ చైర్స్ వినికిడి మిషన్లు లాంటి ఉపకరణాలను అందిస్తున్నామని అన్నారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఒంకార్, ఆలీమ్ కో సంస్థ ప్రతినిధులు ప్రియ, ఎంపీఓ శరత్, ఏపీఓ ప్రసూన రాణి, ఏపీఎం నాగేశ్వరరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి

ఏటూరునాగారం: దివ్యాంగుల సహాయఉపకరణాల కోసం ఆలింకో సహకారంతో డబ్ల్యూసీడీ, ఎస్సీ ఆధ్వర్యంలో ఎంపిక, నమోదు కోసం శుక్రవారం(నేడు) మండల కేంద్రంలోని గిరిజనభవన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ ప్రేమలత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గిరిజన భవన్‌ను ఆమె పరిశీలించారు. ఈ శిబిరంలో అర్హులైన దివ్యాంగులను గుర్తించి వారికి అవసరమైన సహాయ ఉపకరణలను అందించే ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దివ్యాంగులు గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన వ్యక్తులు మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, సదరం సర్టిఫికెట్, ఆధాయ ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డులు, యూడీఐడీ కార్డు, అంధులైన బాలలు చదువుతున్నంటువంటి పాఠశాల లేదా, కళాశాల నుంచి బోనఫైడ్ సర్టిఫికెట్ తీసుకోవాలని రావాలని కోరారు. మరింత సమాచారం 99086 28891 సంప్రదించాలన్నారు.

గుడుంబా నిర్మూలనకు సహకరించాలి



మాట్లాడుతున్న ఎస్సై తాజొద్దీన్

ఏటూరునాగారం: గుడుంబా నిర్మూలనకు గ్రామస్తులు, యువత, మహిళలు సహకరించాలని ఎస్సై తాజొద్దీన్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఎస్సై హాజరై మాట్లాడారు. గుడుంబా తాగడం వల్ల పూర్తి అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. గుడుంబాను నిర్మూలించడానికి మహిళలు ముందు అడుగు వేయాలన్నారు. మత్తు పదార్థాలకు యువత బానిసై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే 100 నంబర్‌కు డయల్ చేయాలని ఎస్సై అన్నారు. ఇంటిలో చిన్న చిన్న గొడవలు జరిగిన 100కు కాల్ చేయడం సరికాదన్నారు. రాత్రి సమయంలో యువత మద్యం తాగి గుంపులుగా కనబడితే చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం గంజాయి నిర్మూలన వాల్‌పోస్టర్లను పోలీసులు ఆవిష్కరించి ప్రధాన కూడళ్లలో అంటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పత్తె మహ్మద్, చేల వినయ్, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేస్తున్న ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి

ఎస్ఎస్‌తాడ్వాయి: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పంబపూర్, దమెరవాయి, కొండపర్తి గ్రామాల్లో సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఫేక్ మెసేజ్‌లకు స్పందించవద్దన్నారు. సైబర్ నేరాలగాళ్ల మోసాలకు గురితై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ సందర్భంగా పంబపూర్‌లోని ప్రైమరీ పాఠశాలలోని విద్యార్థులకు పరీక్షల ప్యాడ్, కాంపక్స్ బాక్సులను ఎస్సై శ్రీకాంత్ రెడ్డి పంపిణీ చేశారు.

మూడు బెల్ట్‌షాపుల్లో చోరీ!

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని మూడు బెల్ట్‌షాపుల్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు తెలిసింది. మద్యం దుకాణాలకు సమీపంలోని మూడు బెల్ట్‌షాపుల్లో చోరీకి పాల్పడి ఫుల్ బాటిళ్లు, సీసీ కెమెరాల హార్డ్ డిస్క్‌తోపాటు మద్యం క్వార్టర్ సీసాలను కూడా ఎత్తుకెళ్లినట్లు సమాచారం. అయితే బాధితులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎలాంటి ఫిర్యాదు చేయలేదు. మద్యానికి బానిసైన వ్యక్తులు ఈ చోరీకి పాల్పడినట్లు సమాచారం.

సౌండ్ బాక్స్‌లతో ఇబ్బంది కలిగించొద్దు



డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై వెంకటేష్

కన్నాయిగూడెం: ట్రాక్టర్లకు సౌండు బాక్స్‌లు పెట్టి పాటలతో, రాష్ డ్రైవ్ చేస్తు ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దని ఎస్సై ఇనిగాల వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై వచ్చిపోయే వాహనాలను ఆపి వాటికి ఉన్న సౌండ్ సిస్టములను తొలగించారు. వారికి వాటివలన కలుగు ఇబ్బందులను అవగాహన కల్పించారు. నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే రోడ్లపై సౌండ్ పెట్టి పాటలతో వెళ్లడంతో తోటి ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. దీనితో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. బాక్స్‌లు పెట్టినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్



మాట్లాడుతున్న డీఎస్పీ రవీందర్

ములుగు రూరల్: దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని డీఎస్పీ రవీందర్ అన్నారు. ఈ మేరకు గురువారం మండల పరిధిలోని ఇంచర్ల గిరిజన గురుకుల పాఠశాలలో మత్తు పదార్థాల నిషేధం, యాంటీ ర్యాగింగ్‌పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటుగా మారి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. గురుకుల పాఠశాల, కళాశాలలో ర్యాగింగ్‌కు పాల్పడడం చట్టరీత్యా నేరమన్నారు. గురుకులంలో విద్యార్థులు కలిసి మెలసి చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. మత్తు పదార్థాల అమ్మకాల విషయం తెలిస్తే నేరుగా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల కదలికపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ ఝాన్సీ, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంకును కన్నాయిగూడెం తరలించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

ఏటూరునాగారం: కన్నాయిగూడెంలో నడిచే పంజాబ్‌నేషనల్ బ్యాంకును 1992లో ఏటూరునాగారానికి తరలించారని తిరిగి కన్నాయిగూడేనికి తరలించాలని బీజేపీ జిల్లా నాయకుడు పల్లా బుచ్చయ్య, గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని పంజాబ్‌నేషనల్ బ్యాంకు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుచ్చయ్య మాట్లాడుతూ.. 1992 పూర్వం కన్నాయిగూడెంలో బ్యాంక్ నడిచేదని ఆ తర్వాత కొన్ని కారణాల దృష్ట్యా ఏటూరునాగారం తరలించారన్నారు. ఇప్పుడు కన్నాయిగూడెం మండలం ఏర్పాటు అయ్యిందని అక్కడ పోలీస్‌స్టేషన్, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు కూడా ఏర్పాటు అయ్యాయన్నారు. ఏటూరునాగారంలో ఉండడం వల్ల 50 కిలోమీటర్ల దూరం నుంచి రైతులు, విద్యార్థులు రావాల్సి వస్తోందని, తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారన్నారు. బ్యాంకు ఉన్నతాధికారులు స్పందించి వెంటనే బ్యాంక్‌ను అక్కడికి తరలించాలని కోరారు. నామని తిరుపతి, కావిరి రాంబాబు, చిట్యాల అరుణ్‌కుమార్, బొగ్గుల నాగేశ్వర్‌రావు, ఎస్ కే మహబూబ్, బోట రాములు, పొడెం లక్ష్మీ, పుల్ల సుశీల, చిట్యాల సీత, చిట్యాల మాణిక్యం పాల్గొన్నారు.